క్లుప్తంగా

న్యాయమూర్తిని కలిసిన కలెక్టర్



పుష్పగుచ్ఛం అందిస్తున్న కలెక్టర్

మెదక్ కలెక్టరేట్: జిల్లా ప్రిన్సిపల్ సెషన్స్ జడ్జి లక్ష్మీశారదను కలెక్టర్ రాజర్షిషా సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

సీఎం సహాయనిధి పేదలకు మేలు



చెక్కును అందిస్తున్న వైస్ చైర్మన్ శ్రీనివాస్

తూప్రాన్: సీఎం సహాయనిధి పేదలకు ఎంతగానో మేలు కలుగజేస్తుందని సోమవారం మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ అన్నారు. పట్టణానికి చెందిన విశాల్‌కు చెందిన రూ.28 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును ఆయన తండ్రి శ్రీనివాస్‌కు అందజేశారు. బీఆర్ఎస్ నాయకులు ధన్‌రాజు, వెంకటేశ్, బాలేష్, రాజేశ్వర్‌గుప్తా, జయరాములు పాల్గొన్నారు.

'సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి'

అల్లాదుర్గం(మెదక్): సేవాలాల్ జయంతిని ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి సంతోశ్‌నాయక్ కోరుతూ సోమవారం తహసీల్దార్ తులసీరాంకు వినతిపత్రం అందజేశారు. గిరిజన నాయకులు శివరాం, అనిల్, చందర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అక్కమ్మ ఆలయ వార్షికోత్సవం

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల పరిధిలోని చిట్కుల్ గ్రామ శివారులోని అక్కమ్మతల్లి ఆలయ 25వ వార్షికోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అక్కమ్మ ఆలయ వార్షికోత్సవాలు గ్రామానికి చెందిన పంతులు నర్సింలు, పంతులు పండరి, పంతులు రవికుమార్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ గోపాల్‌రెడ్డి, ఆలయ నిర్వాహకులు, అర్చకుడు గిరిధారి చారి, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రం శివ్వంపేటకు చెందిన పలువురు బాధితులకు జెడ్పీటీసీ మహేశ్‌గుప్తా ఆర్థికసాయం అందజేశారు. గ్రామానికి చెందిన ఆంజనేయులు అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేల నగదు, నిత్యావసర సరుకులు అందజేశారు. ఇదే గ్రామానికి చెందిన పేద కుటుంబానికి చెందిన సత్తమ్మ అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకొని రూ.5 వేల నగదు, నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు పోచగౌడ్, గౌరీశంకర్, అశోక్, దావుద్, విఠల్ తదితరులు ఉన్నారు.

108 వాహనం తనిఖీ

అల్లాదుర్గం(మెదక్): అల్లాదుర్గంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన 108 వాహనాన్ని జిల్లా సూపర్‌వైజర్ మహేశ్‌కుమార్ సోమవారం తనిఖీ చేశారు. వాహనాన్ని పరిశీలించి వాహనం కండీషన్, ఏమైన ఇబ్బందులు ఉన్నాయా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏఎఫ్ఈ శ్రీనివాస్, సంగమేశ్వర్, పైలెట్లు మహేశ్వర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా మల్లికార్జున స్వామి జాతర



అగ్ని గుండాలను తిలకిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రం కౌడిపల్లిలో జరుగుతున్న ఉత్సవాల్లో సోమవారం ఒగ్గుపూజారులు మల్లికార్జునస్వామికి కల్యాణం నిర్వహించారు. జాతరలో భాగంగా నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేసి, అగ్ని గుండాలను తిలకించారు. దీంతోపాటు కంచన్‌పల్లిలో మల్లన్న ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకుడు, టీఆర్ఎస్ నాయకుడు శ్రీధర్‌గుప్తా, జెడ్పీకోఆప్షన్ సభ్యుడు మన్సూర్, సొసైటీ వైస్‌చైర్మన్ చిన్న చిన్నంరెడ్డి, నీరజారెడ్డి, శెట్టయ్య, యాదవ సంఘం నాయకులు పవన్, సాయిలు, భిక్షం, నాగరాజు, లింగమయ్య, అర్జున్, పోచయ్య, భూమయ్య, వెంకటయ్య, మల్లేశ్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

'కంటివెలుగు' నిరుపేదలకు వరం

మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్



కౌడిపల్లి(నర్సాపూర్): మహ్మద్‌నగర్‌లో వైద్యశిబిరాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీఓ శ్రీనివాస్



రామాయంపేట(మెదక్): కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ సబిత

రామాయంపేట(మెదక్): కంటివెలుగు కార్యక్రమం నిరుపేదలకు వరంగా మారిందని రామాయంపేట మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్ పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో కౌన్సిలర్ సౌభాగ్యశ్యాంతో కలిసి మున్సిపల్ చైర్మన్ కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టి విజయలక్ష్మి, సహకార సంఘం చైర్మన్ బాదె చంద్రం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సరాపు యాదగిరి, మున్సిపల్ కౌన్సిలర్లు చిలుక గంగాధర్, దేమె యాదగిరి, బొర్ర అనిల్‌కుమార్, కంటివెలుగు కేంద్రం ఇన్‌చార్జ్ డాక్టర్ సునంద, మహిళా రిసోర్స్ పర్సన్లు, ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

కంటివెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని నార్సింగి ఎంపీపీ సబిత సూచించారు. మండలంలోని వల్లూరు గ్రామంలో గ్రామ సర్పంచ్ మహేశ్వరితో కలిసి కంటివెలుగు శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ... ఇప్పటివరకు నార్సింగి మండలంలో నాలుగు గ్రామాల్లో 1304 మందికి కంటిపరీక్షలు నిర్వహించమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఆనందమేరి, ఎంపీటీసీ సత్యనారాయణ, ఉపసర్పంచ్ రాములు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మైలారం బాబు, నార్సింగి పట్టణాధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, వల్లూర్ బీఆర్ఎస్ వల్లూరు గ్రామశాఖ అధ్యక్షుడు అబ్దుల్ వాహెద్, పంచాయతీ పాలకవర్గం, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని మహ్మద్‌నగర్‌లో కంటి వెలుగు వైద్య శిబిరాన్ని ఎంపీడీఓ శ్రీనివాస్ సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్‌తో పాటు వైద్యచికిత్సలను పరిశీలించారు. వైద్యసిబ్బంది, అంగన్‌వాడీలు ఐకేపీ సిబ్బంది సమన్వయంతో పనిచేసి లక్ష్యం పూర్తి చేయాలని తెలిపారు.

వెల్దుర్తి(తూప్రాన్): అంధత్వ నివారణకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు శిబిరాలను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ స్వరూప అన్నారు. మాసాయిపేట మండల పరిధిలోని రామంతాపూర్ గ్రామంలో రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రణీత, ఎంపీడీఓ వెంకటలక్ష్మమ్మ, ఐకేపీ ఏపీఎం శంకరయ్య పాల్గొన్నారు.



వెల్దుర్తి(తూప్రాన్): రామంతాపూర్‌లో..

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని పైతర గ్రామ సర్పంచ్ సంతోష గ్రామంలోని పంచాయతీ ఆవరణలో, రంగంపేట పీహెచ్‌సీ సీహెచ్‌ఓ సుదర్శన్‌తో కలిసి కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దశంకరంపేట(మెదక్): పేటతో పాటు మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో కంటివెలుగు శిబిరంలో పలువురికి కంటి అద్దాలను అందజేశారు. వైద్యులు వికాస్, సారిక కోరారు.

డబుల్‌బెడ్రూం ఇళ్లు మంజూరు చేయాలి

తహసీల్దార్ కార్యాలయం ఎదుట మహిళల ధర్నా



రామాయంపేట(మెదక్): ధర్నా చేస్తున్న మహిళలు

రామాయంపేట(మెదక్): నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు చేయాలని, అర్హులకు దళిత బంధు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం మహిళలు సీపీఎం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. స్థానిక మహిళలతో పాటు మండలంలోని కాట్రియాల, దంతేపల్లి గ్రామాలకు చెందిన మహిళలు ఆందోళనలో హాజరయ్యారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యురాలు బాలమణి మాట్లాడుతూ.. ఇళ్ల మంజూరు కాకపోవడంతో గ్రామాల్లో నిరుపేదలు పూరి గుడిసెల్లో నివాసం ఉంటూ ఇబ్బందులు పడుతున్నరని పేర్కొన్నారు. అర్హులైన దళితులకు దళిత బంధు మంజూరు చేయాలన్నారు. అనంతరం ఆమె మహిళలతో కలిసి తహసీల్దార్ మన్నాన్‌కు వినతిపత్రం అందజేశారు. ఆందోళనలో సీపీఎం, సీఐటీయూ కార్యకర్తలు పాల్గొన్నారు.

వెల్దుర్తి(తూప్రాన్): పేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ ఆధ్వర్యంలో వెల్దుర్తి, మాసాయిపేట తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ఆందోళన చేశారు. ఆందోళనలో వ్యకాస జిల్లా అధ్యక్షుడు నరేందర్, కార్యదర్శి మల్లేశం, నాయకులు రమేశ్, ప్రవీణ్, రేణుక, నాగమణి, మంజుల, వినోద పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలు సరికాదు

మెదక్‌జోన్: మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో మధ్య తరగతి ప్రజలు ఆందోళన చెందుతున్నారని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. సోమవారం మెదక్‌లోని ఎస్‌బీఐ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. కోట్లాది మంది భారతీయుల పొదుపును ప్రమాదంలో పడేస్తూ మార్కెట్ విలువను కోల్పోతున్న కంపెనీల్లో ఎల్ఐసీ, ప్రభుత్వ రంగ బ్యాంకులు, ఆర్థిక సంస్థలు పెట్టుబడులు పెట్టే అంశంపై పార్లమెంట్‌లో చర్చించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీసీసీ నాయకులు మామిళ్ల ఆంజనేయులు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ నాయకులు గోవింద్, లింగంగౌడ్, పంజా మహేందర్, రాజలింగం, రమేశ్‌గౌడ్, ఆవుల గోపాల్‌రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ఇస్మాయిల్, ఇతరులు పాల్గొన్నారు.

రైతులకు వర్మీకంపోస్ట్ పంపిణీ

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల పరిధిలోని చిట్కుల్ గ్రామ పంచాయతీలో వర్మీకంపోస్ట్ (సేంద్రీయ ఎరువు) రైతులకు పంపిణీ చేశామని సర్పంచ్ గోపాల్‌రెడ్డి, కార్యదర్శి తిరుపతి అన్నారు. సోమవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డంప్‌యార్డులో తడిచెత్తతో తయారు చేసిన సేంద్రీయ ఎరువులు విక్రయిస్తున్నమన్నారు. ఒక్కో ప్యాకెట్‌లో కిలోన్నర వరకు ఎరువు ఉంటుందని, ప్యాకెట్‌ను రూ. 30 కి అమ్ముతున్నామన్నారు. ఈ ఎరువులు పెరటి తోటలకు, కూరగాయాల పంటల దిగుబడికి బాగా పని చేస్తాయన్నారు. ఎరువులు విక్రయించగా, వచ్చిన డబ్బులను గ్రామ కార్మికుల కోసం వినియోగిస్తామన్నారు. గ్రామంలోని పలువురు రైతులు వర్మీకంపోస్ట్ ఎరువులను కొనుగోలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



ఎరువులను అందిస్తున్న కార్యదర్శి తిరుపతి

వీఓఏల సమస్యలు పరిష్కరించాలి



కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న వీఓఏలు

మెదక్ కలెక్టరేట్: తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జిల్లాలోని వీఓఏలు సోమవారం కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇటీవల రామాయంపేట మండలం కాట్రియాల గ్రామ సంఘం వీఓఏ శ్యామలపై అసభ్యకరంగా మాట్లాడిన డీపీఎం ప్రకాశ్‌పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినా, ఇప్పటి వరకు ఎలాంటి స్పందన లేదని సెర్ప్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి సాయాగౌడ్, రామలక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన జిల్లా కలెక్టర్ స్పందించి, మాకు న్యాయం జరిగేలా చూడాలని వారు కోరారు. కార్యక్రమంలో జిల్లాలోని ఆయా గ్రామాలకు చెందిన వీఓఏలు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల అందజేత

పెద్దశంకరంపేట(మెదక్): కల్యాణలక్ష్మి పథకం పేదలకు వరం లాంటిదని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం పేట మండలంలో 23 మందికి మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మురళిపంతులు, సర్పంచ్ సత్యనారాయణ, రైతుబంధు అధ్యక్షుడు సురేశ్‌గౌడ్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు దత్తు, ఎంపీటీసీ వీణసుభాష్‌గౌడ్, నాయకులు అంజయ్య, రవీందర్, శంకర్‌గౌడ్, అశోక్, రాములు, కోఆప్షన్ సభ్యులు యాదుల్‌హుస్సేన్, తహసీల్దార్ చరణ్‌సింగ్, ఆర్ఐ. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

ఆలయ అభివృద్ధికి విరాళం



చెక్కును అందిస్తున్న దాత

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని పెద్దగొట్టిముక్కలోని స్వయంబు ఉమా సంగమేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి విరాళం అందజేశారు. సోమవారం ఆలయం వద్ద కాటేజీల నిర్మాణానికి పటాన్‌చెరు వాస్తవులు తలారీ ఈశ్వర్ రూ.8 లక్షల చెక్కును ఆలయ నిర్మాణ ధర్మకర్త కవితహన్మంత్‌రెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నవీన్, నాయకులు ఆంజనేయులు, మురళిరెడ్డి, అంజిరెడ్డి, పెంటారెడ్డి, లక్ష్మణ్, మల్లేశ్ తదితరులున్నారు.

ఆహ్వానం



ఆహ్వాన పత్రికను అందిస్తున్న సభ్యులు

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రం శివ్వంపేటలో నిర్మించిన ఆలయంలో బగలాముఖి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠకు రావాలని ఆలయ కమిటీ సభ్యులు శుక్రవారం రాష్ట్ర మంత్రి సబిత ఇంద్రరెడ్డి, మాజీ శాసన మండలి చైర్మన్ స్వామిగౌడ్‌తో పాటు పలువురు ప్రముఖులకు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ నెల 8, 9, 10 తేదీలో నిర్వహించే అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠకు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు శాస్త్రుల వెంకటేశ్వరశర్మ, హైకోర్టు న్యాయవాది శివకుమార్‌గౌడ్, జెడ్పీటీసీ మహేశ్‌గుప్తా, సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, నాయకులు యాదగిరి, తదితరులు ఉన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



టేక్మాల్(మెదక్): విద్యార్థులతో ఉపాధ్యాయులు

టేక్మాల్(మెదక్): మండలంలోని బొడ్మట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి విద్యాబోధన చేశారు. ఇందులో హెచ్‌ఎంగా ఎస్. రుక్మిణి, డీఈఓగా పి.యశస్విని, ఎంఈఓగా సైలాని బాబా, డిప్యూటీ ఈఓగా ఏం అఖిల, కలెక్టర్‌గా ముబిన్, ఎస్ఎంసీ చైర్మన్‌గా కె. విజయ్, ఉపాధ్యాయులుగా నందిని, మౌనిక, పూజ, ప్రశాంత్, జశ్వంత్, మధు, నరేశ్ సల్మాన్‌రాజ్‌లు వ్యవహరించారు. కార్యక్రమాన్ని పాఠశాల హెచ్ఎం పిచ్చయ్య, ఉపాధ్యాయులు రాజేశ్వర్, శివ శంకర్, ఇందిరా, అర్చన, రాధిక, రాణి పర్యవేక్షించి, ఉత్తమ బోధన కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

పాపన్నపేట(మెదక్): మండలంలోని చీకోడ్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు స్వయం పాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కిషన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బ్యాంకు రుణాలపై అవగాహన

తూప్రాన్: మండలంలోని మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో నాబార్డ్ సౌజన్యంతో జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ తూప్రాన్ శాఖ ఆధ్వర్యంలో బ్యాంకు రుణాలపై సోమవారం కళాజాత నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారులు సహకార బ్యాంకు ద్వారా రైతులకు చేకూరుతున్న ప్రయోజనాలను ఆట పాటల రూపంలో వివరించారు. ఈ మేరకు తూప్రాన్ సహకార బ్యాంక్ మేనేజర్ లలిత మాట్లాడుతూ.. వ్యవసాయ, వ్యవసాయేతర, చిన్న మధ్య తరహా వ్యాపార రుణాలు, గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో గృహ, స్వదేశీ, విదేశీ విద్య, వాహన రుణాలు, మహిళా సంఘాలకు రుణాలు తక్కువ వడ్డీకే సకాలంలో అందిస్తున్నట్లు తెలిపారు. దీర్ఘకాలిక రుణాల మాఫీ అనేది ఉండదనే విషయాన్ని రైతులు మర్చిపోయారని వాపోయారు. రైతులు తీసుకున్న రుణాలను చెల్లించి బ్యాంకుకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం రుక్మిణి, ఉప సర్పంచ్ ఆంజనేయులుగౌడ్, సహకార బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ సుధాకర్, లక్ష్మణ్, రాజేశ్, వీఓఏ సంతోష, రైతులు పాల్గొన్నారు.

వెల్దుర్తి(తూప్రాన్): మండల కేంద్రమైన వెల్దుర్తిలో డీసీసీబీ ఆధ్వర్యంలో అందుతున్న సేవలపై నాబార్డ్ అధికారులు కళాకారులతో కళా ప్రదర్శన ఏర్పాటు చేశారు. బ్యాంక్ మేనేజర్ సుధాకర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఖాతాదారులకు అందిస్తున్న సేవలను కళాకారులు వివరించారు.

వరిని పూర్తిగా ఆరబెట్టి నీరు పెట్టాలి

పెద్దశంకరంపేట ఏడీఏ రాం ప్రసాద్

టేక్మాల్(మెదక్): గ్రామాల్లోని రైతులు వరి పంటను పూర్తిగా ఆరబెడుతూ నీటిని పెట్టినట్లయితే పంట ఎదుగుదల బాగుంటుందని ఏడీఏ రాం ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని అచ్చన్నపల్లి, చంద్రుతండా గ్రామాల్లో ఏడీఏ వరి క్షేత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వాతావరణంలో ఆకస్మిక మార్పులు, రెండు సీజనల్ పంటల మధ్య విరామం లేకపోవడం, వానకాలం నుంచి యాసంగి సీజన్ వరకు పురుగుల బెడదతో వరికి తెగుళ్ల సోకుతున్నట్లు తెలిపారు. ఒక సీజన్‌కు మరో సీజన్‌కు కనీసం ఒక నెల విరామం ఇవ్వాలన్నారు. వానకాలం పంట కోసిన కొద్ది రోజులకే రైతులు వరి సాగు చేస్తే తెగుళ్లకు గురికావాల్సి వస్తుందన్నారు. తెగుళ్ల సమస్యను అధిగమించడానికి ఎకరానికి 400ఎంఎల్ క్లోరిపారిపాస్, 3 గుళికలు కార్బోఫ్యూరాన్ వేయాలని సూచించారు. వ్యవసాయాధికారుల సూచనలతోనే పంటలను సాగు చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ప్రవీణ్, రైతులు తదితరులు ఉన్నారు.



వరిని పరిశీలిస్తున్న ఏడీఏ రాం ప్రసాద్

సంక్షిప్త వార్తలు

◆ పీహెచ్‌సీకి స్థల పరిశీలన

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని పైతర గ్రామంలో ఆరోగ్య ఉపకేంద్రం(సబ్ సెంటర్) నూతన భవన నిర్మాణానికి సోమవారం స్థలాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సీహెచ్‌ఓ సుదర్శన్ పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ సంతోష, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, ఎల్లేశం పాల్గొన్నారు.

◆ భక్తి శ్రద్ధలతో మహాపడిపూజ

నర్సాపూర్: పట్టణంలో సోమవారం వీరప్పగురూజీ ఆధ్వర్యంలో రెండోవార్డు కౌన్సిలర్ లతరమేశ్ దంపతులు తమ ఇంట్లో మహాపడి పూజ చేశారు. పూజల్లో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, శివ దీక్షపరులు, ఆయా పార్టీల నాయకులు, మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్ పాల్గొన్నారు.

◆ మద్యం సేవించి వాహనాలు నడపొద్దు

అల్లాదుర్గం(మెదక్): అల్లాదుర్గం రహదారిపై సోమవారం ఎస్ఐ ప్రవీణ్‌రెడ్డి వాహనదారులకు డ్రంకెన్‌డ్రైవ్ చేపట్టారు. మద్యం తాగి వాహనం నడుపుతున్న డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఆయన

◆ కేలండర్ ఆవిష్కరణ

నర్సాపూర్: జిల్లా కల్లుగీత కార్మికుల కేలండర్‌ను సోమవారం గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు, నర్సాపూర్ మున్సిపాలిటీ కౌన్సిలర్ అశోక్‌గౌడ్ పలువురు సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు రాజాగౌడ్, అశోక్‌గౌడ్, యాదాగౌడ్, భిక్షపతిగౌడ్, కృష్ణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

◆ 'ఇది కమీషన్ల బడ్జెట్'

నర్సాపూర్: రాష్ట్ర బడ్జెట్‌తో పేదలకు ఒరిగిందేమి లేదని, ఇది కమీషన్ల బడ్జెట్‌గా ఉందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు సింగాయిపల్లి గోపి విమర్శించారు. సోమవారం మంత్రి హరీశ్‌రావు ప్రవేశ పెట్టిన బడ్జెట్‌పై ఆయన మాట్లాడుతూ.. పేదలకు ఉపయోగపడే విద్య, వైద్య రంగాలకు తక్కువ ప్రాధాన్యత ఇవ్వడం విచారకరమని అన్నారు.

◆ ఘనంగా మల్లన్న ఉత్సవాలు

నర్సాపూర్: నర్సాపూర్‌లోని హన్మంతాపూర్ శివారులోని మల్లికార్జునస్వామి వార్షిక ఉత్సవాలు సోమవారం భక్తులు ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా మల్లికార్జునస్వామికి పూజలు చేపట్టారు.

◆ విగ్రహాలను పునః ప్రతిష్ఠించాలి

మెదక్ కలెక్టరేట్: మెదక్ జిల్లా కేంద్రంలో రోడ్ల అభివృద్ధిలో భాగంగా తొలగించిన అంబేడ్కర్ విగ్రహాలను పునః ప్రతిష్ఠించాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు సంజీవ్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం జిల్లా మాల మహానాడు ఆధ్వర్యంలో కలెక్టర్ రాజర్షిషాను కలిసి సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి పెంటయ్య, ప్రధాన కార్యదర్శి కొల్చారం యాదగిరి, వర్కింగ్ ప్రెసిడెంట్ పోతరాజు బాబురావు, చంద్రయ్య, యాదగిరి, కుమార్, బాలేశ్, సాయి ప్రసాద్ పాల్గొన్నారు.

◆ 10న టాలెంట్ టెస్ట్

నర్సాపూర్: ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నెల 10న పదవ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న టాలెంట్ టెస్ట్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ గంగరాజు సూచించారు. టాలెంట్ టెస్ట్‌కు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు శ్రీకాంత్‌తో కలిసి ఆవిష్కరించారు.

◆ పాఠశాల పరిశీలన

చేగుంట(తూప్రాన్): మండలంలోని చందాయిపేట గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలను సర్పంచ్ స్వర్ణలతభాగ్యరాజ్ సోమవారం సందర్శించారు. పాఠశాలలో మన ఊరు - మనబడి పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సంతోశ్, హెచ్ఎం ఊర్మిళ, ఉపాధ్యాయులున్నారు.

కుళ్లిపోతున్న వరి పంట

కౌడిపల్లి(నర్సాపూర్): ఏపుగా పెరగాల్సిన వరి పంట కుళ్లిపోయి ఎండిపోతోంది. ఈ సంఘటన మండలంలోని ధర్మాసాగర్‌లో యువరైతు శాగ అనీల్ సాగు చేస్తున్న పొలంలో చోటు చేసుకుంది. ఎన్ని మందులు వేసినా కోలుకోవడం లేదని, దీంతో రైతు తీవ్రంగా నష్టపోతున్నానని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. వివరాలు ఇలా ఉన్నాయి.. ధర్మాసాగర్ గ్రామానికి చెందిన రైతు శాగ అనీల్ తన మూడెకరాల్లో 1010 రకం వరి పంటను సాగు చేశాడు. గత నెలలో నాట్లు వేయగా, ప్రస్తుతం గత పక్షం రోజుల నుంచి వరి కుళ్లిపోయి ఎండిపోతుంది. దీంతో వివిధ రకాల మందులు తెచ్చి స్ప్రే చేసినా రోగం మాత్రం తగ్గడంలేదని చెప్పాడు. ఇప్పటి వరకు మూడెకరాలకు సుమారు రూ. 59వేలు ఖర్చు చేసినట్లు తెలిపారు. అయిన పంట కోలుకోవడంలేదని వాపోతున్నాడురు. అధికారులు స్పందించి, న్యాయం చేయాలని కోరారు.

సల్ఫర్ ఇన్‌ఫెక్షన్‌తో..

వరి పొలం సల్ఫర్ ఇన్‌ఫెక్షన్, జింక్ లోపంతో వేరు కుళ్లిపోయి ఎండిపోతున్న పంటను ఏఓ స్వప్న సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పంటను మొదట్లో గుర్తించి సరైన సస్యరక్షణ చర్యలు తీసుకొని ఉంటే నష్టం తగ్గేదన్నారు. పొలంలో నీరులేకుండా ఆరబెట్టడం, కలుపు తీయడం, అంతర కృషి చేయడంవల్ల పంటను కాపాడుకోవచ్చని తెలిపారు. రెండు రోజుల క్రితం పిచికారీ చేసినందున వారం తర్వాత మరో మారు పంటకు సరైన మోతాదులో రసాయనాలు స్ప్రే చేయాలన్నారు. పంటలో ఏ మార్పులు వచ్చిన వ్యవసాయ అధికారులను సంప్రదించాలన్నారు.



కౌడిపల్లి(నర్సాపూర్): కుళ్లిన పిలకలను చూపుతున్న రైతు అనీల్

మొక్కజొన్నకు ఎండు తెగులు

చేగుంట(తూప్రాన్): మండలంలోని రుక్మాపూర్ గ్రామంలో మొక్కజొన్న పంటలకు ఎండు తెగులు సోకినట్లు గుర్తించినట్లు వ్యవసాయ అధికారి హరి ప్రసాద్ అన్నారు. సోమవారం రుక్మాపూర్‌లోని మొక్కజొన్న పంటకు సోకిన తెగులు నివారణకు కాపర్‌ఆక్సీ క్లోరైడ్ 3గ్రాములు లీటర్ నీటిలో కలిపి మొక్కజొన్న మొదళ్లలో పిచికారీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి అశోక్‌రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో రైతులు సాగు చేస్తున్న వేరుశనగ పంటను సోమవారం మండల వ్యవసాయ అధికారి శ్వేతా కుమారి పరిశీలించారు.

వరిని తొక్కించిన రైతు



చిలప్‌చెడ్(నర్సాపూర్): పంటను తొక్కిస్తున్న రైతు మహిపాల్‌రెడ్డి

చిలప్‌చెడ్(నర్సాపూర్): యాసంగి సీజన్‌లో వరి సాగు చేస్తున్న రైతులకు మోగిపురుగు (కాండం తొలుచు పురుగు) సమస్య ఎక్కువైంది. సోమవారం మండల పరిధిలోని చండూర్ గ్రామానికి చెందిన మహిపాల్‌రెడ్డి గ్రామ శివారులో తనకున్న నాలుగు ఎకరాల్లో సాగు చేస్తున్న వరి పంటలో మోగిపురుగు బెడద ఎక్కువ అయింది. దీంతో పంటను ట్రాక్టర్ దమ్ముచక్రాలతో తొక్కించాడు. పంటకు మోగిపురుగు ఆశించడంతో రెండుసార్లు పురుగు మందులు పిచికారీ చేశాడు. అయినా.. పంటలో మోగిపురుగు తగ్గకపోవడంతో తన పొలాన్ని ట్రాక్టర్ దమ్ము చక్రాలతో తొక్కించాడు.